रजिस्ट्री सं. डि. २२१
Registered No. D. 221 — Price : Rs. 5-00
రిజిస్ట్రీ సంఖ్య. డి. 221 — మూల్యము : రూ. 5-00

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण

**EXTRAORDINARY**

అసాధారణ

भाग XVI अनुभाग 1

Part XVI Section 1

భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित

**PUBLISHED BY AUTHORITY**

ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

सं/–१ नई दिल्ली सोमवार २ जूलै १९९० ११ आषाढ १९१२ शक खंड ५
No. 1 New Delhi Monday 2nd, July 1990 11th Ashad 1912 Saka Vol. 5
సంఖ్య. 1 న్యూఢిల్లీ సోమవారము 2వ జూలై 1990 11వ ఆషాఢ 1912 శక సంపుటము 5

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 25th October, 1989/3rd Kartik 1911 Saka

The Translations in Telugu of the following, namely :—

(1) The Protection of Civil Rights Act, 1955 (Act 22 of 1955), (2) The Cattle Trespass Act, 1871 (Act 1 of 1871) and (3) The Specific Relief Act, 1963 (Act 47 of 1963), are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ.
## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ 25 అక్టోబరు, 1989/3వ కార్తీక 1911 శక

ఈ క్రింది చట్టములు, అనగా :—

(1) ది ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్టు, 1955 (1955లోని 22వ చట్టము) (2) ది కేటల్ ట్రెస్‌పాస్ యాక్టు, 1871 (1871లోని 1వ చట్టము) మరియు (3) ది స్పెసిఫిక్ రిలీఫ్ యాక్టు, 1963 (1963లోని 47వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారముక్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# సివిలు హక్కుల రక్షణ చట్టము, 1955

## (1955 లోని 22వ చట్టము)

[8 మే, 1955]

1["అస్పృశ్యతను" ప్రచారము చేసినందుకు మరియు ఆచరించినందుకు], దానినుండి ఉత్పన్నమైన ఏ దేని నిరర్హతను అమలు జరిపినందుకు మరియు తత్సంబంధమైన విషయములకు శిక్షను విహితపరచుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క ఆరవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:—

సంగ్రహ నామము, విస్తరణ మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును 2[సివిలు హక్కుల రక్షణ చట్టము. 1955] అని పేర్కొనవచ్చును.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును;

(3) ఇది కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతముచేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భము అన్యథా అపేక్షించిననే తప్ప—

3[(ఎ) "సివిలు హక్కులు" అనగా సంవిధానములోని 17 వ అనుచ్ఛేదముద్వారా అస్పృశ్యతానిర్మూలన కారణముగా ఒక వ్యక్తికి ప్రాప్తించు ఏదేని హక్కు అని అర్థము;]

5[(ఎఎ) "హోటలు" అను పదమునందు అల్పాహారశాల, భోజన గృహము, వసతిగృహము, కాఫీ హౌస్ మరియు కేఫె చేరియుండును;

4[(బి) "స్థలము" అను పదమునందు గృహము, భవనము, ఇతర కట్టడము మరియు ఆవరణ చేరియుండును; మరియు గుడారము, వాహనము, జలయానము కూడ ఆ పదమునందు చేరియుండును;]

(సి) "సార్వజనిక వినోదస్థలము" అను పదమునందు జనులందరిని ప్రవేశింపనిచ్చునట్టి మరియు వినోదపు ఏర్పాటు దానియందు ఉండునట్టి, లేక వినోదము జరిగెడి ఏదేని స్థలము చేరి యుండును.

విశదీకరణము—"వినోదము" అను పదమునందు ఏదేని ప్రదర్శనము. అభినయము, ఆట, క్రీడ మరియు ఏదేని ఇతర విధమగు వేడుక చేరియుండును.

(డి) "సార్వజనిక ఆరాధన స్థలము" అనగా ఏ విధమగు పేరుతో పిలువబడునప్పటికిని, సార్వజనిక మతారాధన స్థలముగా ఉపయోగింపబడునట్టి లేక ఏదేని మత సేవా నిర్వహణకు గాని అందు ప్రార్థనలు జరుపుటకుగాని ఏ దేని మతము నవలంభించు లేక ఏదేని మత

---

1. "అస్పృశ్యత ఆచరణ"కు బదులు అస్పృశ్యత (అపరాధముల) సవరణ మరియు వివిధ నిబంధనల చట్టము, 1976, 2వ పరిచ్ఛేదము ద్వారా ఉంచబడినవి.

2. "అస్పృశ్యత (అపరాధముల) చట్టము"నకు బదులు పై చట్టపు 3వ పరిచ్ఛే. ద్వారా ఉంచబడినది.

3. అదే చట్టపు 4వ పరిచ్ఛే. ద్వార చొప్పించబడినది.

4. పూర్వపు ఖండము (బి)కి బదులు అదే చట్టపు 4(2i) పరిచ్ఛే. ద్వారా ఉంచబడినది.

5. ఖండము (ఎ) తిరిగి ఖండము (ఎఎ)గా వ్రాయబడినది అదే చట్టపు 4వ పరిచ్ఛే. చూడుము.

శాఖకు లేక దాని ఏదేని వర్గమునకు చెందు వ్యక్తులకందరకు సాధారణముగ అర్పింపబడి, వారందరిచే సాధారణముగ ఉపయోగింపబడునట్టి స్థలము అని అర్థము; [1][మరియు అందు—

(i) ఏదేని అట్టి స్థలమునకు అనుబంధమైయున్న లేక సంలగ్నమైయున్న సమస్త ప్రదేశములు మరియు ఉప పూజామందిరములు ;

(ii) సార్వజనిక ఆరాధన స్థలముగా ఉపయోగించుటకై సొంతదారుచే వాస్తవముగా అనుమతింపబడి, వ్యక్తిగత స్వామ్యమునందున్నట్టి ఆరాధన స్థలము ;

(iii) సార్వజనిక మతారాధన స్థలముగా ఉపయోగించుటకు సొంత దారుచే అనుమతింపబడి వ్యక్తిగత స్వామ్యమునందున్నట్టి స్థలమునకు అనుబంధమైయున్న ప్రదేశము లేక ఉపపూజామందిరము;]
చేరియుండును.

[2][(డిఎ) "విహితపరచబడిన" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమావళి ద్వారా విహితపరచబడిన అని అర్థము ;

(డిబి) "అనుసూచిత కులములు" అను పదము సంవిధానములోని 366వ అనుచ్ఛేదము యొక్క ఖండము (24)లో దానికి ఈయబడిన అర్థమునే కలిగియుండును;]

(ఇ) "దుకాణము" అనగా, టోకుగాగాని చిల్లరగాగాని, టోకుగాను, చిల్లరగాను రెండు విధములుగా గాని, సరుకులను విక్రయించునట్టి ఏదేని ఆవరణ అని అర్థము: [3][మరియు అందు:—

(i) తిరుగుచు అమ్మెడి వ్యక్తిచేగాని, విక్రేతచేగాని, సంచార వ్యాన్‌పై లేక బండిపై గాని సరుకులు విక్రయింపబడు ఏదేని స్థలము:

(ii) చాకలికొట్టు మరియు క్షౌరశాల;

(iii) గిరాకీదార్లకు సేవలొనర్చు ఏదేని ఇతర స్థలము;]
చేరియుండును.

**మత సంబంధమైన నిరర్హతలను అమలు జరిపినందుకు శిక్ష.**

3. "అస్పృశ్యత" ఆధారముగా ఎవరేని వ్యక్తిని—

(ఎ) అట్టి వ్యక్తి అవలంబించు మతమునే అవలంబించు ఇతర వ్యక్తులకు [4][......................]లేక వారిలోని ఏదేని వర్గమునకు ప్రవేశార్హత గల ఏదేని సార్వజనిక ఆరాధన స్థలములో అట్టి వ్యక్తిగ ప్రవేశించుట నుండి నివారించినవారెవరైనను; లేక

(బి) అట్టి వ్యక్తి అవలంబించు మతమునే అవలంబించు ఇతర వ్యక్తులకు [4][......................] లేక వారిలోని ఏదేని వర్గమునకు అనుమతిగలిగినట్టి రీతిలోను అదే మేరకును అట్టి వ్యక్తిగ ఏదేని సార్వజనిక ఆరాధన స్థలములో ఆరాధన చేయుటనుండి లేక ప్రార్థనలు జరుపుటనుండి లేక ఏదేని మత సంబంధ సేవను నిర్వర్తించుటనుండిగాని, ఏదేని పవిత్రమైన చెరువు, బావి, ఊట, ఏరు, [5][నది లేక సరోవరములో స్నానముచేయుటనుండి లేక ఆ నీటిని ఉపయోగించుటనుండి లేక అట్టి చెరువు, ఏరు, నది లేక సరోవరము] యొక్క గట్టున స్నానము చేయుటనుండిగాని, నివారించిన వారెవరైనను;

[6][ఒక మాసమునకు తక్కువ కాని, ఆరు మాసములకు మించని, కాలావధి పాటు కారావాసముతోను, వంద రూపాయలకు తక్కువ కాని ఐదు వందల రూపాయలకు మించని, జుర్మానాతోను శిక్షింపబడదగియుందురు.]

---

1 "మరియు ఏదైన అట్టి స్థలమునకు అనుబంధమైయున్న లేక సంబద్ధమైయున్న సమస్త ప్రదేశములు మరియు ఉపపూజామందిరములు" అనుపదబంధమునకు బదులు 1976లోని 106వ చట్టపు 4(iii) పరిచ్ఛే. ద్వారా ఉంచబడినవి.

2 అస్పృశ్యత (అపరాధముల) సవరణ మరియు వివిధ విబంధనల చట్టము,1976, పరిచ్ఛే.4(iv) ద్వారా చేర్చబడినవి.

3 1976లోని 106వ చట్టము, 4వ పరిచ్ఛేదము ద్వారా కొన్ని పదములకు బదులు (19–11–1976నుండి) ఉంచబడినవి.

4 "లేక అదే మతశాఖకు చెందియున్న" అనుపదములు, అదే చట్టపు 5వ పరిచ్ఛే. ద్వారా లుప్తము చేయబడినవి.

5 అదే చట్టపు 5వ పరిచ్ఛే. ద్వారా (19–11–1976 నుండి) చొప్పించబడినవి.

6 కొన్నిపదములకు బదులుగా (19–11–1976నుండి) అదే చట్టపు 5వ పరిచ్ఛే. ద్వారా ఉంచబడినవి.

విశదీకరణము:- ఈ పరిచ్ఛేదము మరియు 4వ పరిచ్ఛేదము నిమిత్తము బౌద్ధ, సిక్కు లేక జైన మతమును అవలంబించు వ్యక్తులైనను, వీరశైవులు, లింగాయితులు, ఆదివాసులు, బ్రహ్మ, ప్రార్థన, ఆర్య సమాజములు మరియు స్వామి నారాయణ సంప్రదాయ అనుయాయులతో సహా, ఏరూపము, లేక వికాసదశలోనున్నదైనను, హిందూ మతము నవలంబించు వ్యక్తులైనను, హిందువులుగ భావింపబడుదురు.

సాంఘిక నిర్హ్వతలను అమలు జరిపినందుకు శిక్ష.

4. "అస్పృశ్యత" ఆధారముగా ఏ వ్యక్తి పట్లనైనను,—

(i) ఏదేని దుకాణము, సార్వజనిక ఉపాహారశాల, హోటలు, లేక సార్వజనిక వినోద స్థలమునందు ప్రవేశించు విషయమునగాని;

(ii) ఏదేని సార్వజనిక ఉపాహారశాల, హోటలు, ధర్మశాల, సరాయి లేక ముసాఫిర్ ఖానాలో సాధారణ ప్రజానీకము, [1][లేక అందలి ఏదేని ఒక వర్గము] యొక్క ఉపయోగముకొరకు ఉంచబడిన ఏవేని పాత్రలను, ఇతర వస్తువులను ఉపయోగించు విషయమునగాని;

(iii) ఏదేని వృత్తిని చేయు లేక ఏదేని ఉపజీవికను, వ్యాపారమును, వర్తకమును [2][లేక ఏదేని పనిలో ఉద్యోగమును] కొనసాగించు విషయమున గాని;

(iv) ప్రజానీకముయొక్క లేక [1][అందలి ఏదేని వర్గము] యొక్క ఇతర సభ్యులు ఉపయోగించుటకు, లేక ప్రవేశించుటకు హక్కు కలిగినట్టివగు ఏదేని నది, వాగు, ఊట, బావి, చెరువు, నీటితొట్టి, నీటిగొట్టము లేక నీరుగల ఇతర స్థలమును, ఏదేని స్నానపుగట్టు, సమాధివాటిక, లేక స్మశాన వాటికను, ఏదేని మరుగుదొడ్డి, రోడ్డు లేక మార్గమును, ఏదేని ఇతర కూడలి స్థలమును ఉపయోగించు లేక అందు ప్రవేశించు విషయమునగాని ;

(v) పూర్ణతః లేక భాగతః రాజ్య నిధులచే నిర్వహింపబడు ధార్మిక లేక సార్వజనిక ప్రయోజనముకొరకు ఉపయోగింపబడునట్టి లేక సాధారణ ప్రజానీకమునకు లేక [1][అందలి ఏదేని వర్గము] నకు అర్పింపబడినట్టి ఏదేని స్థలమును ఉపయోగించు లేక అందు ప్రవేశించు విషయమునగాని;

(vi) సాధారణ ప్రజానీకము యొక్క లేక [1][అందలి ఏదేని వర్గము] యొక్క మేలుకొరకు ఏర్పరచబడిన ధార్మిక ట్రస్టునుబట్టి కలుగు ఏదేని మేలును అట్టివ్యక్తిగా అనుభవించు విషయమునగాని;

(vii) ఏదేని సార్వజనిక వాహనమును ఉపయోగించు లేక దానిలో ప్రవేశించు విషయమునగాని;

(viii) ఏ వాడలోనైనను ఏదేని నివాస గృహమును నిర్మించు, ఆర్జించు లేక ఆక్రమించు విషయమునగాని;

(ix) సాధారణ ప్రజానీకమునకు లేక [1][అందలి ఏదేని వర్గము వారికి ప్రవేశార్హత గల ఏదేని ధర్మశాల, సరాయి లేక ముసాఫిర్ఖానాను ఉపయోగించు విషయమునగాని;

(x) ఏదేని సాంఘిక లేక మత సంబంధమైన ఆచారము, వాడుక లేక సంస్కారమును పాటించుటకుగాని, [3][ఏదేని మత, సాంఘిక లేక సాంస్కృతిక సంబంధమైన ఊరేగింపులో పాల్గొను లేక దానిని జరిపించు] విషయమునగాని;

(xi) నగలను మరియు అలంకరణ సామగ్రిని ఉపయోగించు విషయమునగాని;

---

1 కొన్ని పదములకు బదులు (19-11-1976నుండి) 1976లోని 106వ చట్టపు 6వ పరిచ్ఛే. ద్వారా ఉంచబడినవి.

2 అదే చట్టపు 6వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976నుండి) చొప్పించబడినవి.

3 "ఏదైన మత సంబంధమైన ఊరేగింపులో పాల్గొనుట" కు బదులు అదే చట్టపు 6వ పరిచ్ఛే. ద్వారా ఉంచబడినవి.

ఏవేని నిరర్హతలను అమలుపరచు వారెవరైనను ¹[ఒక మాసమునకు తక్కువ కాకుండ, ఆరుమాసములకు మించని కాలావధిపాటు కారావాసముతోను, వంద రూపాయలకు తక్కువ కాకుండ, ఐదు వందల రూపాయలకు మించని,జుర్మానాతోనుశిక్షింపబడదగియుందురు].

²[విశదీకరణము:— ఈ పరిచ్ఛేదము నిమిత్తము "ఏదేని నిరర్హతను అమలుపరచుట" యందు "అస్పృశ్యత" ఆధారముగా చూపబడు ఎట్టి భేదభావమైనను చేరియుండును].

5. "అస్పృశ్యత" ఆధారముగా,—

వైద్యశాలలు మొదలైన వాటిలో వ్యక్తులను చేర్చుకొనుటకు నిరాకరించినందుకు శిక్ష.

(ఎ) ఏదేని వైద్యశాల, ఔషధశాల, విద్యాసంస్థ లేక విద్యార్థి వసతి గృహము ³(x x x x x x x x) సాధారణ ప్రజానీకము యొక్క లేక అందలి ఏదేని వర్గము యొక్క మేలుకై పోషింపబడియున్నచో లేక నిర్వహింపబడుచున్నచో, అట్టి ఏదేని వైద్యశాల, ఔషదశాల, విద్యాసంస్థ లేక ఏదేని విద్యార్థి వసతి గృహములో ఏ వ్యక్తినైనను చేర్చుకొనుటకు నిరాకరించిన వారెవరైనను ; లేక

(బి) పైనచెప్పిన సంస్థలలో దేనిలోనైనను చేర్చుకొనిన పిమ్మట అట్టి ఎవరేని వ్యక్తిపట్ల భేదభావము చూపునట్టి ఏదేని కార్యమును చేసిన వారెవరైనను ;

⁴[ఒక మాసమునకు తక్కువ కాకుండ, ఆరు మాసములకు మించని, కాలావధిపాటు కారావాసముతోను,వందరూపాయలకు తక్కువ కాకుండ, ఐదు వందల రూపాయలకు మించని జుర్మానాతోను శిక్షింపబడదగియుందురు].

సరుకులు విక్రయించుటకు లేక సేవలు చేయుటకు నిరాకరించినందుకు శిక్ష.

6. మామూలు వ్యాపార సరళిలో ఇతర వ్యక్తులకు ఏవేని సరుకులను విక్రయించుట లేక ఏవేని సేవలు చేయుట, ఏ సమయమున, ఏ స్థలమున, మరియు ఏ నిబంధనల పై మరియు షరతులపైన జరుపునో అదే సమయమున, స్థలమున, మరియు అవే నిబంధనలపైనను, షరతులపైనను. అస్పృశ్యత ఆధారముగా ఎవరేని వ్యక్తికి అట్టి సరుకులను విక్రయించుటకు లేక సేవలను చేయుటకు నిరాకరించిన వారెవరైనను;

⁵[ఒక మాసమునకు తక్కువ కాని, ఆరు మాసములకు మించని, కాలావధిపాటు కారావాసముతోను, వందరూపాయలకు తక్కువకాని, ఐదు వందల రూపాయలకు మించని జుర్మానాతోను శిక్షింపబడుదురు].

"అస్పృశ్యత" మూలముగా ఉత్పన్నమగు ఇతర అపరాధములకు శిక్ష.

7. (1) (ఎ) సంవిధానములోని 17వ అనుచ్ఛేదము క్రింద "అస్పృశ్యత" నిర్మూలించబడిన కారణముగా ఏ వ్యక్తికైనను ప్రాప్తించు ఏదేని హక్కును అతడు వినియోగించకుండ నివారించు వారెవరైనను ; లేక

(బి) అట్టి ఏదేని హక్కును వినియోగించుకొను ఎవరేని వ్యక్తిని పీడించు, హానికైనను, క్షోభకైనను గురిచేయు, అడ్డగించు లేక అడ్డగించునట్లుచేయు, లేక అడ్డగించుటకు ప్రయత్నించువారెవరైనను, ఎవరేని వ్యక్తిని, అతడు ఏదేని అట్టి హక్కును వినియోగించినాడను కారణముగా పీడించు, హానికైనను, క్షోభకైనను గురిచేయు లేక బహిష్కరించు వారెవరైనను ; లేక

(సి) ఎవరేని వ్యక్తిని లేక వ్యక్తుల వర్గమును, లేక సాధారణముగ ప్రజానీకమును సంభాషణతోగాని, వ్రాతమూలమునగాని, సంజ్ఞలద్వారాగాని కంటికి కనుపించునట్లు తెలియజేయుటద్వారాగాని, అన్యథాగాని ఏ రూపమునైనను "అస్పృశ్యత" ను ఆచరించుటకు పురికొల్పు లేక ప్రోత్సహించువారెవరైనను ; ⁶[లేక]

1. కొన్నిపదములకు బదులు (19-11-1976 నుండి) 1976లోని 106చట్టపు 7వ పరిచ్ఛే. ద్వారా ఉంచబడినవి.
2. అదే చట్టపు 6వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976 నుండి) చొప్పించబడినది.
3. "దానికి సంబద్ధమైయున్న" అనుపదములు 1976లోని 106వ చట్టపు 7వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976 నుండి) లుప్తము చేయబడినవి.
4. కొన్ని పదములకు బదులుగా 1976లోని 106వ చట్టము 7వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976-నుండి) ఉంచబడినవి.
5. కొన్ని పదములకు బదులు అదే చట్టపు 8వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976 నుండి) ఉంచబడినది.
6. 1976లోని 106వ చట్టపు 9వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976 నుండి) చొప్పించబడినది.

(డి) [1]["అస్పృశ్యత" ఆధారముగా, అనుసూచిత కులమునకు చెందిన సభ్యుని అవమానించు లేక అవమానించుటకు] ప్రయత్నించువారెవరైనను [2][ఒక మాసమునకు తక్కువ కాకుండ, ఆరు మాసములకు మించని, కాలావధి పాటు కారావాసముతోను మరియు వంద రూపాయలకు తక్కువకాకుండ, ఐదు వందల రూపాయలకు మించని, జుర్మానాతోను శిక్షింపబడుదురు.]

[3][విశదీకరణము I] :— ఒక వ్యక్తి,—

(ఎ) మరొక వ్యక్తికి ఏదేని గృహమును అద్దెకిచ్చుటకు లేక భూమిని కౌలు కిచ్చుటకుగాని, దానిని ఉపయోగించుటకై లేక ఆక్రమించుటకై అనుమతినిచ్చుటకుగాని, నిరాకరించినచో. లేక అట్టి మరొక వ్యక్తితో వ్యవహారము చేయుటకుగాని, అతని వద్ద కిరాయికి పని చేయుటకుగాని అతనితో వర్తకము చేయుటకుగాని, ఏదేని ఆచారగతముగా వచ్చుచున్న సేవను అతనికి చేయుటకుగాని అతని నుండి పొందుటకుగాని, నిరాకరించినచో, లేక పైన చెప్పబడిన పనులలో దేనినైనను, అట్టి పనులు మామూలు వ్యాపార సరళిలో సామాన్యముగా చేయబడుచుండు నిబంధనలపై చేయుటకు నిరాకరించినచో ; లేక

(బి) అట్టి సాంఘికమైన, వృత్తిపరమైన, లేక వ్యాపార విషయక సంబంధములను తాను మామూలుగా నిర్వహించునట్లు అట్టి మరొక వ్యక్తితో నిర్వహించకుండినచో,

ఆ మరొక వ్యక్తిని బహిష్కరించినట్లు భావింపబడవలెను.

[1][విశదీకరణము II] :— ఖండము (సి) నిమిత్తము ఒక వ్యక్తి—

(i) ప్రత్యక్షముగనైనను పరోక్షముగనైనను "అస్పృశ్యత"ను గాని, ఏ రూపముననైనను దాని ఆచరణనుగాని ప్రచారముచేయుచో ; లేక

(ii) అతడు చారిత్రిక, తాత్త్విక లేక మత సంబంధమైన ఆధారములపై గాని, కుల వ్యవస్థయొక్క ఏదేని సంప్రదాయపు ఆధారముపైగాని ఏదేని ఇతర ఆధారముపై గాని, ఏ రూపముననైనను "అస్పృశ్యత" యొక్క ఆచరణను సమర్థించుచో ;

"అస్పృశ్యత" యొక్క ఆచరణను ప్రేరేపించినట్లు లేక ప్రోత్సహించినట్లు భావింపబడవలెను.]

[1][ (1ఎ) సంవిధానములోని 17వ అనుచ్ఛేదము క్రింద "అస్పృశ్యతా" నిర్మూలన కారణముగా ఎవరేని వ్యక్తికి ప్రాప్తించిన ఏదేని హక్కును వినియోగించినందుకు ప్రతీకారమునకై లేక పగ సాధించుటకై అతని శరీరము లేక ఆస్తిపట్ల ఏదేని అపరాధమును చేయువారెవరైనను, ఆ అపరాధము రెండు సంవత్సరములకు మించునట్టి కాలావధిపాటు కారావాసముతో శిక్షింపబడదగినదైన యెడల, రెండు సంవత్సరములకు తక్కువకాని కాలావధి పాటు కారావాసముతోను, జుర్మానాతోను శిక్షింపబడదగియుందురు.]

(2) ఒక వ్యక్తి "అస్పృశ్యత"ను ఆచరించలేదను ఆధారముపై లేక ఈ చట్టపు ఆశయముల సంసిద్ధికై ఏదేని కార్యము చేసినాడను ఆధారముపై—

(i) తన సమాజమునకు లేక అందలి ఏదేని వర్గమునకు చెందిన అట్టి ఎవరేని వ్యక్తికి, అట్టి సమాజము లేక వర్గము యొక్క సభ్యుడుగా అతడు కలిగియుండు ఏదేని హక్కును లేక విశేషాధికారమును అతనికి నిరాకరించువారెవరైనను ; లేక

(ii) అట్టి వ్యక్తిని వెలివేయుటలో ఏదేని పాత్ర వహించు వారెవరైనను;

[4][ఒక మాసమునకు తక్కువకాకుండ, ఆరు మాసములకు మించని, కాలావధివరకు కారావాసముతోను, వంద రూపాయలకు తక్కువ కాని, ఐదు వందల రూపాయలకు మించని, జుర్మానాతోను శిక్షింపబడదగియుందురు.]

---

1 1976లోని 106వ చట్టపు 9వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976నుండి) చొప్పించబడినది.

2 కొన్నిపదములకు బదులు అదే చట్టపు 9వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976నుండి) ఉంచబడినవి.

3 అదే చట్టపు 9వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976 నుండి) తిరిగి అంకెవేయబడినది.

4 కొన్నిపదములకు బదులు ఉంచబడినవి.

7ఎ. (1) "అస్పృశ్యత" ఆధారముగా ఎవరేని వ్యక్తిని ఏదేని పాకీపని చేయుమని గాని, ఊడ్చుమనిగాని, ఏదేని జంతు కళేబరమును తొలగించుమనిగాని, ఏదేని జంతువు చర్మమును ఒలుచుమనిగాని, బొడ్డు తాడును కోయుమనిగాని, అటువంటి ఏదేని ఇతర పనిని చేయుమనిగాని బలవంతము చేయువారెవరైనను "అస్పృశ్యత" మూలముగా ఉత్పన్నమగు నిరర్హతను అమలుపరచినట్లు భావింపబడవలెను. [1](శాసన విరుద్ధమైన నిర్బంధ శ్రమ ఎప్పుడు. అస్పృశ్యతను ఆచరించినట్లు భావించబడును.

(2) "అస్పృశ్యత" మూలముగా ఉత్పన్నమగు నిరర్హతను అమలుపరచెనని ఉప పరిచ్ఛేదము (1) క్రింద భావింపబడెడువారెవరైనను,

మూడు మాసములకు తక్కువకాకుండ, ఆరు మాసములకు మించని, కాలావధిపాటు కారావాసముతోను. వంద రూపాయలకు తక్కువకాకుండ, ఐదు వందల రూపాయలకు మించని, జుర్మానాతోను శిక్షింపబడుదురు.

[1][విశదీకరణము:— ఈ పరిచ్ఛేదము నిమిత్తము "బలవంతము" అను పదమునందు, సాంఘికముగా లేక ఆర్థికముగా బహిష్కరింతుమను బెదరింపు చేరియుండును.

8. 6వ పరిచ్ఛేదము క్రింద అపరాధియని నేరనిర్ణయము చేయబడిన వ్యక్తి, ఆ అపరాధము దేనికి సంబంధించి చేయబడినదో అట్టి ఏదేని వృత్తి, వ్యాపారము ఆజీవిక లేక ఉద్యోగమునుగూర్చి తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనముక్రింద ఏదేని లైసెన్సును కలిగియున్నప్పుడు, ఆ అపరాధమును విచారణచేయు న్యాయస్థానము, ఆ పరిచ్ఛేదము క్రింద అట్టి వ్యక్తి పాత్రుడై యుండునట్టి ఏదేని ఇతర శాస్తికి భంగములేకుండ, ఆ న్యాయస్థానము సబబని భావించునట్టి కాలావధిపాటు ఆ లైసెన్సు రద్దు కావలెననిగాని నిలుపుదల చేయబడవలెననిగాని ఆదేశించవచ్చును; మరియు అట్లు లైసెన్సు రద్దుచేయు లేక నిలుపుదల చేయు న్యాయస్థానపు ప్రతి ఉత్తరువు, అది అట్టి ఏదేని శాసనము క్రింద లైసెన్సును రద్దు చేయుటకు లేక నిలుపుదల చేయుటకు సమర్థతగల ప్రాధికారిచే చేయబడియుండిన ఎట్లో అట్లే ప్రభావము కలిగియుండును. కొన్ని సందర్భములలో లైసెన్సుల రద్దు లేక నిలుపుదల.

[2][విశదీకరణము:— ఈ పరిచ్ఛేదములో "లైసెన్సు" అను పదమునందు అనుజ్ఞాపత్రము (పర్మిటు) లేక అనుజ్ఞ చేరియుండును].

9. ప్రభుత్వము నుండి భూమిని లేక ధనమును అనుదానముగ పొందుచున్నట్టి సార్వజనిక ఆరాధన స్థలము [2][లేక ఏదేని విద్యా సంస్థ, లేక విద్యార్థి వసతి గృహము] యొక్క మేనేజరు లేక ట్రస్టీ, ఈ చట్టము క్రింద అపరాధిగా నేరనిర్ణీతుడై యుండి, అట్టి నేరనిర్ణయము ఏదేని అపీలు లేక పునరీక్షణలో తలక్రిందలు చేయబడని యెడల లేక త్రోసివేయబడనియెడల, కేసుయొక్క పరిస్థితుల దృష్ట్యా అట్లుచేయుట అవశ్యకమని ప్రభుత్వము అభిప్రాయపడినచో, అట్టి అనుదానము పూర్ణత: గాని భాగత: గాని నిలిపివేయబడవలెనని లేక పునర్గ్రహణము చేయబడవలెనని ఆదేశించవచ్చును. ప్రభుత్వముచే ఈయబడిన అనుదానముల పునర్గ్రహణము లేక నిలుపుదల.

10. ఈ చట్టముక్రింది ఏదేని అపరాధమునుచేయుటకు దుష్ప్రేరణము చేయువారెవరైనను ఆ అపరాధమునకు నిబంధనానుసారము ఏ శిక్ష గలదో అట్లే శిక్షింపబడదగియుందురు. అపరాధ దుష్ప్రేరణ

[3][విశదీకరణము:— ఈ చట్టము క్రింద శిక్షింపబడదగిన ఏదేని అపరాధమును దర్యాప్తు చేయుటలో బుద్ధిపూర్వకముగా నిర్లక్ష్యముచేయు పబ్లిక్ సేవకుడు ఈచట్టము క్రింద శిక్షింపబడదగిన అపరాధమును దుష్ప్రేరణము చేసినట్లు భావింపబడవలెను.

[4][10ఎ. (1) ఒక ప్రాంతపు నివాసస్తులు ఈ చట్టము క్రింద శిక్షింపబడదగిన ఏదేని అపరాధముతో సంబంధము కలిగియున్నారని, లేక దానిని చేయుటకు దుష్ప్రేరణము చేయుచున్నారని, లేక అట్టి అపరాధమును చేయుటయందు సంబంధముగల వ్యక్తులకు ఆశ్రయమిచ్చు సమష్టి జుర్మానా విధించుటకు రాజ్య ప్రభుత్వాధికారము.

---

1. 1976 లోని 106వ చట్టపు 10వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976 నుండి) చొప్పించబడినది.

2. 1976 లోని 106 వ చట్టపు 11వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976 నుండి) చొప్పించబడినది.

3. 1976 లోని 106వ చట్టపు 12వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976 నుండి) చొప్పించబడినది.

4. అదే చట్టపు 13వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976 నుండి) చొప్పించబడినది.

చున్నారని, లేక అపరాధినిగాని, అపరాధులనుగాని కనుగొనుటకు లేక పట్టుకొనుటకు తమ శక్తి మేరకు సహాయమునంతను చేయుటలేదని, లేక అట్టి అపరాధము చేయుటను గూర్చిన ముఖ్య సాక్ష్యమును అణచిపెట్టుచున్నారని, విహితపరచబడిన రీతిలో పరిశీలన జరిపిన పిమ్మట, రాజ్య ప్రభుత్వము భావించినచో, రాజ్య ప్రభుత్వము, అధికారిక రాజ పత్రములో అధిసూచన ద్వారా అట్టి నివాసస్థులపై సమష్టి జుర్మానాను విధించి, దానిని చెల్లించుటకు సమష్టిగా బాధ్యులైయుండు నివాసస్థుల మధ్య అట్టి జుర్మానాను కేటాయించవచ్చును; మరియు అట్టి కేటాయింపు ఆ నివాసస్థుల వ్యక్తిగత ఆర్థికస్థితినిబట్టి తీసికొనబడిన రాజ్య ప్రభుత్వపు నిర్ణయమునననుసరించి చేయబడవలెను; మరియు అట్లు కేటాయించుటలో, రాజ్యప్రభుత్వము అట్టి జుర్మానాలో ఒక అవిభక్త హిందూ కుటుంబము ఎంత భాగము చెల్లించవలెనో నిర్ణయించవచ్చును :

అయితే, ఒక నివాసస్థునికి కేటాయించిన జుర్మానాను, ఉపపరిచ్ఛేదము (3) క్రింద అతనిచే దాఖలు చేయబడిన అర్జీ ఏదేని ఉన్నచో అది పరిష్కరింపబడువరకు, వసూలు చేయరాదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన అధిసూచన, దండోరా వేయుట ద్వారాగాని, సమష్టి జుర్మానా విధించుటను, సదరు ప్రాంతపు నివాసస్థుల దృష్టికి తెచ్చుటకై పరిస్థితులనుబట్టి రాజ్య ప్రభుత్వము శ్రేష్ఠతమమైనదని తలచునట్టి ఏదేని యితర రీతిగాగాని, ఆ ప్రాంతములో చాటించబడవలెను.

(3) (ఎ) ఉపపరిచ్ఛేదము (1) క్రింద సమష్టి జుర్మానా విధించుటవలనగాని, కేటాయింపు ఉత్తరువు వలనగాని, అన్యాయమునకు గురియైతినని తలచు ఎవరేని వ్యక్తి, విహితపరచబడిన కాలావధిలో, రాజ్య ప్రభుత్వ సమక్షమున లేక ఈ విషయమున ఆ ప్రభుత్వముచే నిర్దిష్టపరచబడిన యితర ప్రాధికారి సమక్షమున, అట్టి జుర్మానా నుండి తనను మినహాయించుమని లేక కేటాయింపు ఉత్తరువులో మార్పు చేయుమని అర్జీని దాఖలు చేసుకొనవచ్చును:

అయితే, అట్టి అర్జీని దాఖలు చేయుటకు ఎట్టి ఫీజునుగాని వసూలు చేయరాదు.

(బి) రాజ్య ప్రభుత్వము, లేక వారిచే నిర్దిష్టపరచబడిన ప్రాధికారి, అర్జీదారు మనవిని వినుటకు యుక్తమైన అవకాశమునిచ్చిన పిమ్మట, తమకు సబబని తోచునట్టి ఉత్తరువును చేయవలెను :

అయితే ఈ పరిచ్ఛేదము క్రింద మినహాయించబడిన, లేక తగ్గించబడిన జుర్మానా సొమ్ము ఏ వ్యక్తి నుండియు వసూలుచేయబడరాదు; మరియు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఒక ప్రాంతమందలి నివాసస్థులపై విధింపబడిన మొత్తము జుర్మానా ఆ మేరకు తగ్గింపబడినట్లు భావింపబడవలెను.

(4) ఉపపరిచ్ఛేదము (3)లో ఏమియున్నప్పటికిని, ఈ చట్టము క్రింద శిక్షింపబడదగిన ఏదేని అపరాధమునకు గురియైనవారినిగాని, ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దిష్టపరచబడిన వ్యక్తుల వర్గమునకు చెందడని తాము అభిప్రాయపడు ఎవరేని వ్యక్తినిగాని, రాజ్యప్రభుత్వము ఉపపరిచ్ఛేదము (1) క్రింద విధింపబడిన సమష్టి జుర్మానాను, లేక అందు కొంత భాగమును చెల్లించు బాధ్యత నుండి మినహాయించవచ్చును.

(5) ఎవరేని వ్యక్తి (అవిభక్త హిందూ కుటుంబముతోసహా) చెల్లించవలసిన సమష్టి జుర్మానా భాగము, అట్టి భాగము మేజిస్ట్రేటుచే విధింపబడిన జుర్మానా అయియుండిన ఎట్లో అట్లే, న్యాయస్థానముచే విధింపబడిన జుర్మానాల వసూళ్ళ కొరకు క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 (1974 లోని 2వ చట్టము) ద్వారా నిబంధించబడిన రీతిలో వసూలు చేయబడ వచ్చును).

**11.** ఈ చట్టముక్రింద ఒక అపరాధమునకు, లేక అట్టి అపరాధ దుష్ప్రేరణమునకు అదివరకే నేరనిర్ణయము చేయబడి ఏదేని అట్టి అపరాధమునకు, లేక దుష్ప్రేరణమునకు మరల నేరనిర్ణీతుడైన వారెవరైనను, [1][నేర నిర్ణయము జరిగిన మీదట— — తరువాతి నేర నిర్ణయమునకు హెచ్చు శాస్తి.

(ఎ) రెండవ అపరాధమునకు, ఆరు మాసములకు తక్కువ కాకుండ ఒక సంవత్సరమునకు మించని, కాలావధిపాటు కారావాసముతోను, రెండు వందల రూపాయలకు తక్కువ కాకుండ ఐదువందల రూపాయలకుమించని జుర్మానాతోను శిక్షింపబడదగియుందురు.

(బి) మూడవ అపరాధమునకు లేక మూడవ అపరాధమునకు తరువాతి ఏదేని అపరాధమునకు, ఒక సంవత్సరమునకు తక్కువ కాకుండ రెండు సంవత్సరములకు మించని కాలావధిపాటు కారావాసముతోను, ఐదు వందల రూపాయలకు తక్కువ కాకుండ వెయ్యి రూపాయలకు మించని, జుర్మానాతోను శిక్షింపబడదగియుందురు.

**12.** ఈ చట్టము క్రింద ఒక అపరాధమగునట్టి ఏదేని కార్యము [2][XXXXX]అను సూచిత కులమునకు చెందిన సభ్యునిపట్ల చేయబడిన యెడల, అట్టి కార్యము తద్విరుద్ధముగా రుజువుపరచబడిననేతప్ప "అస్పృశ్యత" ఆధారముగా చేయబడినట్లు, న్యాయస్థానము పురోభావన చేయవలెను. — కొన్ని సందర్భములలో న్యాయస్థానములచే పురోభావన.

**13.** (1) ఏదేని దావా లేక చర్యలో కలక్లెయిముగాని,ఏదేని డిక్రీ లేక ఉత్తరువును ఒసగుటగాని ఏదేని డిక్రీని లేక ఉత్తరువును పూర్ణత: లేక భాగత: అమలుపరచుటగాని, ఈ చట్టపు నిబంధనలకు ఏ విధముగానైనను విరుద్ధమైనదిగా యున్నచో, అట్టి దావాను లేక చర్యను ఏ సివిలు న్యాయస్థానమైనను గ్రహించరాదు లేక కొనసాగించరాదు లేక అట్టి డిక్రీనిగాని ఉత్తరువునుగాని యొసగరాదు లేక అమలుపరచరాదు. — సివిలు న్యాయస్థానముల అధికారిత యొక్క పరిమితి.

(2) ఏ న్యాయస్థానమైనను ఏదేని విషయమును న్యాయనిర్ణయముచేయుట లోగాని ఏదేని డిక్రీని లేక ఉత్తరువును అమలుపరచుటలోగాని, "అస్పృశ్యత" ఆధారముగా ఎవరేని వ్యక్తికి ఏదేని నిరర్హతను ఆపాదించునట్టి ఏ ఆచారమునైనను, వాడుకనైనను గుర్తించరాదు.

**14.** (1). ఈ చట్టము క్రింద అపరాధమునుచేయు వ్యక్తి కంపెనీయైనచో, అపరాధము చేయబడిన సమయమున కంపెనీయొక్క వ్యాపార నిర్వహణ భారమును వహించి దానికై కంపెనీకి బాధ్యతగల ప్రతి వ్యక్తియు, దోషిగా భావింపబడవలెను మరియు అతనిపై చర్యలు జరుపబడి తదనుసారముగా శిక్షింపబడుటకు అతడు పాత్రుడగును : — కంపెనీలచే అపరాధములు.

అయితే, అట్టి ఎవరేని వ్యక్తి తనకు తెలియకుండ అపరాధము చేయబడినదని గాని అట్టి అపరాధ నివారణకై తగు జాగ్రత్త అంతయు తీసికొనబడినదనిగాని రుజువు చేసినచో, ఈ ఉపపరిచ్ఛేదములోనున్నదేదియు అతనిని ఏ శిక్షకును పాత్రుని చేయదు.

(2) ఉపపరిచ్ఛేదము (1) లో ఏమియున్నప్పటికిని, ఈ చట్టము క్రింద అపరాధము కంపెనీయొక్క ఎవరేని డైరెక్టరు లేక మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి సమ్మతితో చేయబడినయెడల ఆ డైరెక్టరు, మేనేజరు, కార్యదర్శి లేక ఇతర అధికారి కూడ దోషిగా భావింపబడవలెను మరియు అతనిపై చర్యలు జరుపబడి తదనుసారముగా శిక్షింపబడుటకు పాత్రుడగును.

విశదీకరణము :—ఈ పరిచ్ఛేదము నిమిత్తము :—

(ఎ) "కంపెనీ" అనగా ఏదేని నిగమనికాయము, మరియు అందు ఫర్ము లేక వ్యక్తుల ఇతర అసోసియేషన్ చేరియుండును; మరియు

(బి) ఫర్మునకు సంబంధించి "డైరెక్టరు" అనగా ఫర్ము యొక్క భాగస్వామి అని అర్థము.

---

1. కొన్నిపదములకు బదులుగా (19–11–1976నుండి) 1976లోని 106వ చట్టపు 14వ పరిచ్ఛే. ద్వారా ఉంచబడినవి.

2. "సంవిధానపు 366వ అనుచ్ఛేదపు ఖండము(2ఎ) లో నిర్వచింపబడిన" అనుపదములు అదే చట్టపు 15వ పరిచ్ఛే. ద్వారా (19–11–1976నుండి) లుప్తము చేయబడినవి.

సద్భావపూర్వకముగా తీసికొనబడిన చర్యకు రక్షణ.

[1][14-ఎ (1) ఈ చట్టము క్రింద సద్భావపూర్వకముగా చేయబడిన లేక చేయుటకు ఉద్దేశింపబడిన దేనికైనను కేంద్ర ప్రభుత్వముపైగాని, రాజ్య ప్రభుత్వముపైగాని దావా, అభియోగము లేక ఇతర శాసనబద్ధ చర్య ఏదియు ఉండదు.

(2) ఈ చట్టము క్రింద సద్భావపూర్వకముగా చేయబడిన, లేక చేయుటకు ఉద్దేశింపబడిన దేనివలనైనను కలిగిన లేక కలుగగల ఏదేని నష్టమునకై కేంద్ర ప్రభుత్వముపై గాని, రాజ్య ప్రభుత్వముపైగాని దావా లేక ఇతర శాసనబద్ధ చర్య ఏదియు ఉండదు.]

అపరాధములు సంజ్ఞేయములై సంక్షిప్తముగ విచారణ చేయబడ వలసినవై యుండుట.

[2][15. (1) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973, (1974 లోని 2వ చట్టము)లో ఏమియున్నప్పటికిని, ఈ చట్టము క్రింద శిక్షింపబడదగిన ప్రతి అపరాధము, సంజ్ఞేయమైనదై యుండును, మరియు అట్టి ప్రతిఅపరాధము, అది మూడు మాసములకు మించు కనీసకాలావధి పాటు కారావాసముతో శిక్షింపదగిన అపరాధమైనప్పుడు తప్ప, మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటుచేగాని మహానగర ప్రాంతములో మెట్రోపాలిటను మేజిస్ట్రేటుచేగాని సదరు స్మృతిలో నిర్దిష్టపరచబడిన ప్రక్రియననుసరించి సంక్షిప్తముగా విచారణ చేయబడవచ్చును.

(2) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 (1974 లోని 2వ చట్టము) లో ఏమియున్నప్పటికిని, ఎవరేని పబ్లికుసేవకుడు తన పదవీ కర్తవ్య నిర్వహణములో వ్యవహరించుచు లేక అట్లు తాత్పర్యమునిచ్చునట్లుగా వ్యవహరించుచు ఈ చట్టము క్రింద శిక్షింపబడదగిన అపరాధమునకై దుష్ప్రేరణాపరాధమును చేసినట్లు ఆరోపింపబడినప్పుడు,—

(ఎ) సంఘ వ్యవహారములకు సంబంధించి నియోజితుడైన వ్యక్తి విషయములో కేంద్ర ప్రభుత్వముయొక్క; మరియు

(బి) రాజ్య వ్యవహారములకు సంబంధించి నియోజితుడైన వ్యక్తి విషయములో రాజ్యప్రభుత్వము యొక్క

పూర్వమంజూరితో తప్ప, ఏ న్యాయస్థానమైనను అట్టి అపరాధ దుష్ప్రేరణమును సంజ్ఞానము చేయరాదు.

అస్పృశ్యతా నిర్మూలన వలన ప్రాప్తించు హక్కులను పొందవలసిన వ్యక్తులు వాటిని వినియోగించుకొనునట్లు కట్టుదిట్టముచేయుటకు రాజ్యప్రభుత్వ కర్తవ్యము.

15-ఎ. (1) కేంద్ర ప్రభుత్వము ఈ విషయమునచేయునట్టి నియమావళికి లోబడి, రాజ్య ప్రభుత్వము, అస్పృశ్యతా నిర్మూలనము ద్వారా ఉత్పన్నమగు హక్కులను "అస్పృశ్యత" మూలమున ఉత్పన్నమగు ఏదేని నిరర్హతకు గురియగు వ్యక్తులకు అందుబాటులో నుండునట్లును మరియు వారిచే వినియోగించుకొనబడునట్లును కట్టుదిట్టము చేయుటకు ఆవశ్యకమైనట్టి చర్యలను తీసికొనవలెను.

(2) ప్రత్యేకించి, ఉపపరిచ్ఛేదము (1) లోని నిబంధనల సాధారణతకు భంగము కలుగకుండ, అట్టి చర్యలలో ఈక్రిందివి చేరియుండును—

(i) అట్టి హక్కులను వినియోగించుకొనుటకు "అస్పృశ్యత" మూలముగ ఉత్పన్నమైన ఏదేని నిరర్హతకు గురియైన వ్యక్తులకు వీలుకలిగించుటకు గాను, న్యాయవాద సహాయముతోసహా, చాలినన్ని సౌకర్యములను సమకూర్చుట;

(ii) ఈ చట్టపు నిబంధనల ఉల్లంఘనకు అభియోగములను తెచ్చుటకు, లేక వాటిపై పర్యవేక్షణము చేయుటకు అధికారులను నియామకము చేయుట;

(iii) ఈ చట్టము క్రింద అపరాధముల విచారణకొరకు ప్రత్యేక న్యాయస్థానములను నెలకొల్పుట;

(iv) అట్టి చర్యలను రూపొందించుటలో లేక అమలుపరచుటలో రాజ్య ప్రభుత్వమునకు సహాయమొనర్చుటకై, రాజ్యప్రభుత్వము, తాము సబబని తలచునట్టి సముచితస్థాయిలలో కమిటీలను ఏర్పాటుచేయుట;

---

1 1976లోని 106వ చట్టపు 16వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976నుండి) చొప్పించబడినది.

2 అదే చట్టపు 17వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976 నుండి) ఉన్నదానికి బదులు ఉంచబడినది.

(v) ఈ చట్టపు నిబంధనలను ఇతోధికముగ కార్యాన్వితము చేయుటకు చర్యలను సూచించు ఉద్దేశముతో ఈ చట్టపు నిబంధనలు వర్తించుచున్న తీరును నియతకాలికముగా పరిశీలించుటకై ఏర్పాట్లు చేయుట;

(vi) "అస్పృశ్యత" మూలముగా ఉత్పన్నమగు నిరర్హతలకు వ్యక్తులు ఏరంగములలో లోనగుచున్నారో కనిపెట్టి అట్టి రంగములలో అట్టి నిరర్హతలను తొలగించునట్టి కట్టుదిట్టమైన చర్యలను అవలంబించుట.

(3) కేంద్ర ప్రభుత్వము ఉపపరిచ్ఛేదము (1) క్రింద రాజ్య ప్రభుత్వములచే తీసికొనబడు చర్యలను సమన్వయపరచుటకు ఆవశ్యకమగునట్టి చర్యలను తీసికొనవలెను.

(4) కేంద్ర ప్రభుత్వము, ఈ పరిచ్ఛేదపు నిబంధనలను పురస్కరించుకొని తమచే, మరియు రాజ్య ప్రభుత్వములచే తీసికొనబడిన చర్యలపై ఒక నివేదికను ప్రతి సంవత్సరము పార్లమెంటు యొక్క ప్రతి సదనము సమక్షమునను ఉంచవలెను.

**16.** ఈ చట్టములో అన్యథా అభివ్యక్తముగా నిబంధించబడినట్లు తప్ప, ఈ చట్టపు నిబంధనలకు అననుగుణ్యముగా తత్సమయమున అమలులోనున్న ఏదేని ఇతర శాసనము నందుగాని, ఆచారమునందుగాని, వాడుకయందుగాని, అట్టి శాసనమునుబట్టి ప్రభావము కలిగియున్న ఏదేని లిఖతమునందుగాని, ఏదేని న్యాయస్థానము లేక ఇతర ప్రాధికారి యొక్క ఏదేని డిక్రీ లేక ఉత్తరువులోగాని ఏమియున్నప్పటికిని, ఈ చట్టపు నిబంధనలు ప్రభావము కలిగియుండును. ఇతర శాసనములను చట్టము అధిగమించుట.

[1][16-ఎ. పదునాలుగు సంవత్సరములకు మించిన వయస్సుగల ఎవరేని వ్యక్తి ఈ చట్టము క్రింద శిక్షింపబడదగిన ఏదేని అపరాధము చేసినందులకు దోషిగా నిష్కర్షచేయబడినచో, అపరాధుల పరివీక్షణ చట్టము, 1958 (1958 లోని 20వ చట్టము) యొక్క నిబంధనలు అతనికి వర్తించవు. అపరాధుల పరివీక్షణ చట్టము 1958, పదునాలుగు సంవత్సరముల వయస్సుకు మించిన వ్యక్తులకు వర్తింపకుండుట.

16-బి. (1) కేంద్ర ప్రభుత్వము ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటకు రాజపత్రములో అధిసూచనద్వారా నియమములను చేయవచ్చును. నియమములను చేయు అధికారము.

(2) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వముచే చేయబడిన ప్రతి నియమమును అది చేయబడిన పిమ్మట వీలయినంత త్వరితముగ, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధి పాటు దాని ప్రతియొక సదనము సమక్షమునను ఉంచవలెను. ఆ ముప్పది దినములు, ఒకే అధివేశనములోగాని, రెండు లేక అంతకు మించిన వెనువెంటనేవచ్చు అధివేశనములలోగాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పబడిన అధివేశనమునకు లేక వరుసగావచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటుపిమ్మట, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారముగా, ప్రభావరహితమైయుండును; అయినప్పటికిని, ఆ నియమమునందలి ఏదేని అట్టి మార్పుగాని, ఆ నియమపు రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమముక్రింద చేయబడిన దేనియొక్క శాసనమాన్యతకైనను భంగము కలిగించదు].

**17.** అనుసూచిలో నిర్దిష్టపరచబడిన శాసనములు, అవిగాని, వాటిలోగల ఏవేని నిబంధనలుగాని, ఈ చట్టమునకైనను, లేక ఇందుగల నిబంధనలలో దేనికైనను సదృశముగా నున్నంతమేరకు లేక విరుద్ధముగా నున్నంతమేరకు, ఇందుమూలముగా రద్దు చేయబడినవి. రద్దు.

---

[1] 1976లోని 106వ చట్టపు 18వ పరిచ్ఛే. ద్వారా (19-11-1976నుండి) చొప్పించబడినవి.

## అనుసూచి

[17వ పరిచ్ఛేదము చూడుడు]

1. బీహార్ హరిజన్ (రిమూవల్ ఆఫ్ సివిల్ డిసెబిలిటీస్) చట్టము, 1949 (1949 లోని 19వ బీహారు చట్టము).
2. బాంబే హరిజన్ (రిమూవల్ ఆఫ్ సోషల్ డిసెబిలిటీస్) చట్టము, 1946 (1947 లోని 10వ బాంబే చట్టము).
3. బాంబే హరిజన్ టెంపుల్ ఎంట్రీ చట్టము, 1947 (1947 లోని 35వ బాంబే చట్టము).
4. సెంట్రల్ ప్రావిన్సెస్ అండ్ బెరారు షెడ్యూల్డు కాస్ట్సు (రిమూవల్ ఆఫ్ సివిలు డిసెబిలిటీస్) చట్టము, 1947 (1947 లోని 24వ సెంట్రలు ప్రావిన్సెస్ అండ్ బెరారు చట్టము).
5. సెంట్రల్ ప్రావిన్సెస్ అండ్ బెరారు టెంపుల్ ఎంట్రీ ఆథరైజేషను చట్టము 1947 (1947 లోని 41వ సెంట్రల్ ప్రావిన్సెస్ మరియు బెరారు చట్టము).
6. ఈస్టు పంజాబ్ (రిమూవల్ ఆఫ్ రెలిజస్ అండ్ సోషల్ డిసెబిలిటీస్) చట్టము, 1948 (1948 లోని 16వ ఈస్టు పంజాబ్ చట్టము).
7. మద్రాసు రిమూవల్ ఆఫ్ సివిలు డిసెబిలిటీస్ చట్టము, 1938 (1938 లోని 21వ మద్రాసు చట్టము).
8. ఒరిస్సా రిమూవల్ ఆఫ్ సివిలు డిసెబిలిటీస్ చట్టము, 1946 (1946 లోని 11వ ఒరిస్సా చట్టము).
9. ఒరిస్సా టెంపుల్ ఎంట్రీ ఆథరైజేషను చట్టము, 1948 (1948 లోని 11వ ఒరిస్సా చట్టము).
10. యునైటెడ్ ప్రావిన్సెస్ రిమూవల్ ఆఫ్ సోషల్ డిసెబిలిటీస్ చట్టము, 1947 (1947 లోని 14వ యు. పి. చట్టము).
11. వెస్టు బెంగాల్ హిందూ సోషల్ డిసెబిలిటీస్ రిమూవల్ చట్టము, 1948 (1948 లోని 37వ వెస్టు బెంగాల్ చట్టము).
12. హైదరాబాదు హరిజన్ టెంపుల్ ఎంట్రీ రెగ్యులేషన్, 1358 ఎఫ్ (1358 ఫసలీ లోని 55 వది).
13. హైదరాబాదు హరిజన్ (రిమూవల్ ఆఫ్ సోషల్ డిసెబిలిటీస్) రెగ్యులేషన్, 1358 ఎఫ్ (1358 ఫసలీలోని 56 వది).
14. మధ్య భారత్ హరిజన్ అయోగ్యత నివారణ్ విధాన్, సంవత్ 2005 (1949 లోని 15వ మధ్య భారత్ చట్టము).
15. రిమూవల్ ఆఫ్ సివిల్ డిసెబిలిటీస్ చట్టము, 1943 (1943 లోని 42వ మైసూర్ చట్టము).
16. మైసూర్ టెంపుల్ ఎంట్రీ ఆథరైజేషన్ చట్టము, 1948 (1948 లోని 14వ మైసూర్ చట్టము).
17. సౌరాష్ట్ర హరిజన్ (రిమూవల్ ఆఫ్ సోషల్ డిసెబిలిటీస్) ఆర్డినెన్స్ (1948 లోని 40 వది).
18. ట్రావంకోర్–కొచ్చిన్ రిమూవల్ ఆఫ్ సోషల్ డిసెబిలిటీస్ చట్టము, 1125 (1125 లోని 8వ ట్రావంకోర్–కొచ్చిన్ చట్టము).
19. ట్రావంకోర్–కొచ్చిన్ టెంపుల్ ఎంట్రీ రిమూవల్ ఆఫ్ డిసెబిలిటీస్ చట్టము, 1950 (1950 లోని 27వ ట్రావంకోర్–కొచ్చిన్ చట్టము).
20. కూర్గ్ షెడ్యూల్డ్ కాస్ట్సు (రిమూవల్ ఆఫ్ సివిల్ అండ్ సోషల్ డిసెబిలిటీస్) చట్టము, 1949 (1949 లోని 1వ కూర్గ్ చట్టము).
21. కూర్గ్ టెంపుల్ ఎంట్రీ ఆథరైజేషన్ చట్టము, 1949 (1949 లోని 2వ కూర్గ్ చట్టము).

—:o:—